



# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 04 సెప్టెంబరు, 2024 పేజీలు : 7




## నిజాంసాగర్‌లోకి 32.200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతం నుండి 32.200 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి వస్తుందని కాగా నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం 14.01.45 అడుగులు 13.015 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు పేర్కొన్నారు.

ప్రజాపక్షం/నిజాంసాగర్

# బొందెం చెరువు కబ్జాలపై పోలీసుశాఖ కొరడా

### ఐదుగురు అరెస్ట్ : నలుగురు పరారీలో





ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని నాగారంలోని భారతి రాణి కాలనీలోని బొందెం చెరువు ఆక్రమణలపై అధికార యంత్రాంగం కొరడా ఝుళిపించగా పోలీసుశాఖ బాధ్యులపై చర్యలు తీసుకుంటుంది. 10వ డివిజన్ కార్పోరేటట్ కోమలి భర్త నరేష్‌తో పాటు నకిలీ పట్టాలు తయారుచేసిన కోటగల్లీ జావిద్ స్థానిక మహిళా లీడర్ కమలమ్మ బిఆర్ఎస్ నాయకుడు ప్రధాన అనుచరుడైన మక్కల గోపాల్, మస్తాన్‌లను మంగళవారం అరెస్ట్ చేసి రమాండ్‌కు తరలించారు.

### కూల్చివేత నుంచి కేసుల వరకు

బొందెం చెరువు ఆక్రమించి కట్టిన 27ఇళ్లను గతనెల 17న రెవెన్యూ శాఖ అధికారులు పోలీసుల సహాయంతో కూల్చివేసిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్లు, దళారులు, నకిలీ పట్టాలు తయారుచేసే వారు కుమ్మక్కై తమకు చెరువు శిఖం భూమిలో ప్లాట్లు విక్రయించారని బాధితులు ఆరోపించారు. 18న 5వ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు 10 మందిపై ప్రాథమికంగా కేసు నమోదు చేశారు. గతనెల 19న నాలుగు సెక్షన్ల కింద 10మందిపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోమల్ భర్త నరేష్‌తో పాటు కోటగల్లీకి చెందిన జావిద్ ఫోర్జరీ డాక్యుమెంట్లతో పట్టాలు తయారుచేశారని మరో బీఆర్ఎస్ నేత ప్రధాన అనుచరుడు నాగారం ప్రాంతానికి చెందిన మక్కల గోపల్, మస్తాన్ మరో ఐదుగురు కలిసి పేదలకు ప్లాట్లు విక్రయించారని గుర్తించారు. అందులో భాగంగా కోటగల్లీకి చెందిన జావిద్ నిర్వహిస్తున్న ఆన్‌లై న్ సెంటర్‌పై దాడి చేసి నకిలీ పట్టా పాస్‌బుక్‌లతో పాటు ఫో ర్జరీకి ఉపయోగించిన దస్త్రాలను స్టాంపులను సీజ్ చే శారు. పోలీసులు తొలి విడతలో ఐదుగురిని అరెస్ట్ చేశా రు. నకిలీ పట్టాల వ్యవహారంలో బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎంఐఎం నాయకులు జిల్లా కలెక్టర్‌తో పాటు సీపీకి ఫిర్యాదు చేశారు. అయితే ఈ కేసులో ప్రధాన సూత్రధారిని తప్పించారనే ఆరోపణలు వ్యక్తం కాగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై పేదలను ముంచాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ఆరోపించారు.

ఈ క్రమంలో నకిలీ పట్టాల వ్యవహారంలో కేసు నమోదవుతుందా ? బాధ్యులపై చర్యలు తీసుకుంటారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ పోలీసు బాస్ సీరియస్‌గా ఉండటంతో పకడ్బంధీ విచారణతో పాటు బాధ్యుల అరెస్ట్‌కు పక్కా ప్రణాళిక వేశారు. అందులో భాగంగా కీలక సూత్రధారులను పట్టుకుని విచారణ ముందుకు తీసుకెళుతున్నారు. మంగళవారం ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.





# సింగరేణి ఉద్యోగులు క్వార్టర్లను ఆక్రమణ చేయలేదు

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింరేగణి సంస్థకు సంబంధించిన శ్రీరాంపూర్ ఏరియా క్వార్టర్స్‌లలో సింగరేణి ఉద్యోగులు ఎటువంటి ఆక్రమణలు చేయలేదని ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్త అవాస్తవమని శ్రీరాంపూర్ ఏరియా యాజమాన్యం స్పష్టం చేసింది. సంస్థ కేటాయించిన క్వాటర్లలోనే ఉద్యోగులు నివసిస్తున్నారని ఇటీవల క్వార్టర్ కౌన్సిలింగ్‌లో అధికారులు, ఉద్యోగులు బెటర్మెంట్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకొని, క్వార్టర్లను తీసుకున్నారని తెలిపింది. వారు వేరే క్వార్టర్ల రిపేరు కొరకు దరఖాస్తు చేసుకోవడం, వారి క్వార్టర్లు రిపేర్లు ఇంకా పూర్తి కాకపోవడం, పాత క్వార్టర్లను తిరిగి అప్పగించకపోవడంతో వారి పేరు మీద రెండు క్వార్టర్లు కనబడుతున్నాయని వివరించారు. రిపేరు పూర్తి అయిన వెంటనే వారు పాత క్వార్టర్లను అప్పజెప్పడం జరుగుతుందని, సింగరేణిలో ఉన్న అన్ని ఏరియాలో జరిగే నిరంతర ప్రక్రియ మాత్రమేని తెలిపింది. ప్రస్తుతం కార్మికేతరులకు 228 క్వార్టర్లు మాత్రమే అలాట్ చేయడం జరిగిందని, కొన్ని ప్రతికలో వచ్చినట్లు 345 కాదు. అందులో ప్రభుత విభాగ ఉద్యోగులు (న్యాయ, పోలీసు, రెవెన్యూ, పోస్టల్, బ్యాంక్ ఉద్యోగులు) 88 మంది, అలాగే సిఐఎస్ఎఫ్ సిబ్బందికి 66, పాలిటెక్నిక్ ఉద్యోగులకు 19, పాలిటెక్నిక్ కళాశాల బాలికల హాస్టల్‌కు 32, సింగరేణి ఉన్నత పాఠశాల ఉద్యోగులకు 21, సింగరేణి సేవా సమితి వారికి 2, సంబంధిత శాఖల అభ్యర్ధనపై సింగరేణి సంస్థలపై అధికాల అనుమతితో వారికి అలాట్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వారి నివాసార్థమే కేటాయించిన క్వాటర్లను ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇచ్చిన విషయం యాజమాన్య దృష్టికి వచ్చిన యెడల సదరు ఉద్యోగిపై కంపెని నియ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### ఎఐటియుసి నాయకుడు శనిగల శ్రీనివాస్ డిమాండ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా రామగుండం ఆర్‌జివన్ ఆర్‌విఆర్, ఓసిపి ఓబిలో పనిచేస్తున్న వోల్వా డ్రైవర్లు, బ్లాస్టింగ్ కార్మికుల రెండు నెలల వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం శనిగల శ్రీనివాస్ ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థకు ఓబి కార్మికుల శ్రమతోనే వేల కోట్ల లాభాలు వస్తున్నాయని అయినా కార్మికులకు సమయానికి వేతనాలు ఇప్పించడంలో మాత్రం యజమాన్యం పూర్తి నిర్లక్ష్యాన్ని అవలంబిస్తుంది. ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యమే సర్కులర్ ఇచ్చినప్పటికీ, దాన్ని అమలు చేయడంలో అధికారులు పూర్తి స్థాయిలో విఫలం అవుతున్నారు. నేలంతా కష్టపడి పనిచేసిన, ఎప్పుడు వేతనాలు పడతాయో తెలియని దుస్థితిలో ఈరోజు సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అని నినాదం చేసే యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల విషయంలో మాత్రం ఎందుకు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఎఐటియుసిగా ప్రశ్నిస్తున్నాం. వచ్చేవే అరకొర వేతనాలు అవి కూడా సమయానికి ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఎలా బతకుతాయో చెప్పాలి. ఆర్‌వి ఆర్ యజమాన్యం ప్రతి నెల ఇదే తంతును కొనసాగిస్తున్న,అధికారులు ఎందుకు టెండర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టడం లేదు. వేతనాలు ఇచ్చే వరకు విధులు బహిష్కరిస్తామని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకపోతే ఓబి వోల్వో డ్రైవర్లు, బ్లాస్టింగ్ కార్మికులను, ఐక్యం చేసి సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు.

## కోటేశ్వర స్వామి వారి సేవలో ఎస్పీ



**ప్రజాపక్షం/వెల్గటూర్:** ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రం శ్రీ పార్వతి కోటేశ్వర స్వామివారిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ ప్రకాష్ మంగళవారం దర్శించుకున్నారు. మొదటగాఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలుఅందజేశారు. ఎస్సైఉమాసాగర్,ఆలయఅర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాన్ని సందర్శించిన అధికారులు..



**ప్రజాపక్షం/తానూర్;** మండలంలోని ఝరి(బి) గ్రామాన్ని మంగళవారం పంచాయతీరాజ్ డి.ఈ కమలాకర్,పంచాయతి రాజ్ ఏఈ తోఫిక్,సందర్శించారు.గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా బ్రిడ్జ్ పై నుండి వెళ్తున్న నీళ్లను పరిశీలించి బ్రిడ్జి నిర్మాణం యొక్క ఎస్టిమేంట్ గ్రామస్తుల ఆధ్వర్యంలో వేయడం జరిగింది.తొందరలోనే ప్రభుత్వానికి ఇష్టిమెంట్ కాఫీని పంపుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాదవ్ విక్రం,గ్రామస్తులు ఎక్స్ ఎంపీటీసీ శివదాస్,అసమ్ మాధవ్,గుర్ల శ్రీనివాస్,మెడికల్ బొర్గేపొడ్ యోగేష్,ము ల్కో డు పిరాజి,జల్లేవార్భోజన్న,గుర్లయోగేష్,సాయినాథ్యోగేష్,గ్రామస్తులుపాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించాలి



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట;** విద్యార్థులు కష్టం తో కాకుండా పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని మంచిర్యాల డిఇఒ యదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పట్టుదలతో చదివి రానున్న వార్షిక పరీక్షల్లో మంచిమార్కులుసాధించాలని ఆయన అన్నారు. అనంతరం అన్ని తరగతుల రిజిస్టర్లను పరిశీలించారు .తరగతి గదులు శుభ్రంగా ఉండేవిధంగాచూసుకోవాలని లే కుంటే విద్యార్థులుసీజనల్వ్యాధుల బా రిన పడతారని ఉపాధ్యాయులకు సూచించారు.

# పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. అదేవిధంగా ముసలమ్మ చెరువు అలుగు భారీగా పొంగిపొర్లుతుంది. దీంతో పంట పొలాలు నీట మునగడంతో అన్నదాతలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు చెరువులు కుంటలలో జలకళ సంతరించుకుంది. నీట మునిగి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. మరోవైపు అధికారులు వర్షాలు భారీగా పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు. శిథిలావస్థ ఇండ్లలో ఉన్న కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. వర్షాలకు మండలంలోని పలు గ్రామాల చెరువుల అలుగులు పొంగిపోర్లుతున్నారు. వాగులు



భారీగా ప్రవహిస్తున్నాయి.

## విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** జిల్లాలో వరుసగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శిక్షణ అధికారి (డీటీవో) నరేందర్ రాథోడ్ అన్నారు. మండల కేంద్రమైన ఇచ్చోడలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం జిల్లా శిక్షణ బృందం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ప్రసూతి వార్డులో బాలింతలకు అమ్మకు ఆత్మీయతతో... బిడ్డకు ప్రేమతో కిట్లను పంపిణీ చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో విష జ్వరాలు, డెంగ్యూ, చికెన్ గున్య, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రతి గ్రామంలో వైద్య శిబిరంను నిర్వహించి, తగిన విధంగా చర్యలు తీసుకోవాలనీ ఆయన ఆదేశించారు. సీజ



నల్ వ్యాధుల పట్ల ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి కిరణ్ కుమార్, పీహెచ్ఎన్ రాజుబాయి, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సూపర్ వైజర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

## ముంచేస్తున్న ముసురు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట;** రాజన్న సిరిసిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ముసురు పట్టి వారం రోజులు గడిచినా వర్షం తగ్గడం లేదని భారి వర్షాల కారణంగా మళ్ళీ బంగాళఖాతంలో వాయుగుండం ఏర్పడి మరో అస్నా తుఫాను వస్తోందని జంకుతున్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెరువుల తీరం వద్దకు జాలరులు,పర్యాటకులు అత్యుత్సాహం కనపర్చవద్దని అంటున్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య అధికారులు జాగ్రత్తలు వహించాలని సూచిస్తున్నారు.మండల కేంద్రానికి చెందిన సనుగుల లక్ష్మి రాములు ఇల్లు కూలడంతో ఆర్థిక పరిస్థితిని తెలసుకుని ఎంఆర్వో రాంచంద్రం నిత్యావసర సరుకులు అందించారు.ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్కు నివేదిక



పంపుతున్నామని తహసీల్దార్ అన్నారు.ఎప్పటికప్పుడు సమాచారం అందించాలంటే కంట్రోల్ రూం నెంబర్లను ఏర్పాటు చేశామన్నారు.లోతట్టు ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హుకుం జారి చేశారు.విద్యుత్ స్థంబాలుతాకకుండాఉండాలని సెస్ అధికారులు చెప్పారు.

## ర్యాపిడ్ ఫీవర్ సర్వే

**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** మండలంలోని జాల్దా గ్రామంలో మంగళ వారం నర్సాపూర్ (రూరర్) ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇంటింటా ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి మందు బిళ్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గిత్తే సాయి బాలకృష్ణ మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షకాలంలో కలుషిత ఆహార పదార్థాలకు దూరంగా ఉండలని



సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జాధవ్ అర్జున్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బందిపాల్గొన్నారు.

## మోటర్ సైకిల్స్ పై స్పెషల్ డ్రైవ్

**ప్రజాపక్షం/మందమర్రి ;** రామగుండం సిపి ఆదేశాను సారం మందమర్రి పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్లో స్థానిక సిఐ ఆధ్వర్యంలో ఎస్ఐ, సిబ్బంది మందమర్రి మార్కెట్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నెంబర్ ప్లేట్స్ లేని, సరైన రిజిస్ట్రేషన్ కాగితాలు లేని మోటర్ సైకిల్ చోదకులను తనిఖీలు చేసి వాహనాలు సీజ్ చేసి మందమర్రి పోలీస్ స్టేషన్లో ఉంచినట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ వారం రోజుల పాటు ఉంటుందని సరియైన కాగితాలు, హెల్మెట్ నెంబర్ ప్లేట్స్ లేని మోటర్ సైకిల్ చోదకులు ఎవరైనా ఉం టే తగిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేని పక్షంలో జప్తు చేయ బడతాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ర వినాయక ప్రతిష్టాపన కరపత్రాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ;** శ్రీమద్విరాజ్ పోతుటూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 7వ తేదీన కొలువుదీరనున్న కర్ర వినాయకుడి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కరపత్రాలను మంగళవారం బిజెపి ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,రామారావు పటేల్ లు ఆవిష్కరించారు.అనంతరంకమిటీసభ్యులుఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడతూ వినాయక ఉత్సవాలను శాంతియుతంగా,ఘనంగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/జన్నారం ;** మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామికి శ్రావణమాసం సందర్భంగా 30 రోజులు అభిషేకం చేసి మంగళవారం స్వామివారికి అభిషేకం అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఆలయ పురోహితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ప రశాంత్ శర్మ రిషీకేశ్ శర్మ, మోహన్ శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ కమిటి అధ్యక్షులు జక్కు సత్తయ్య గుప్తా, ప్రధాన కార్యదర్శి కొత్త వేణుగోపాల్ గుప్త, కోశాధికారి గుండా లచ్చన్న గుప్త, సభ్యులు ఈగం చంద్రమౌళి గుప్త, కొత్త సత్యనారాయణ గుప్త,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం



**ప్రజాపక్షం/జన్నారం ;** జన్నారం మండల కేంద్రంలో మంగళవారం పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ గర్భిణిలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శశికళతో పాటు అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి, పంచాయతీ సెక్రటరీ రాహుల్, అంగన్వాడీ టీచర్లు పద్మ, సరస్వతి, పిల్లు, గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

## శ్రీ మహా పోచమ్మ ఆలయంలో బహిరంగ వేలం

**ప్రజాపక్షం/సారంగాపూర్;** నిర్మ ల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ మహా అడెల్లిపోచమ్మ దేవాలయం నందు తేదీ గురువారం రోజున బహిరంగ వేలం నిర్వహించబడును,1.ఇతరములు ,2. పూల దండలు అమ్ముకొనే హక్కు,3



.కొబ్బరి ముక్కల సేకరించుకునే హక్కులు వెలములు కలవు.కావున పాటదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కార్యనిర్వాహణఅధికారిబి.రామేష్ తెలిపారు.

# గ్రామ సెక్రటరీలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సీజనల్ వ్యాధుల పట్ల ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల కార్యదర్శులతో సీజనల్ వ్యాధులు పారిశుద్ధ్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎడపల్లి మండలంలోని సీజన్ సీజనల్ వ్యాధులు విజృంభిస్తు న్నాయని మండలంలో పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున డెంగ్యూ కేసులు నమోదవుతు న్నాయని దీనిపై గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించి డ్రైనేజీలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి రెండు మూడు సార్లు ఫాగింగ్ చేయాలని యాంటీ లార్వా మందులను స్ప్రే చేయాలని సూచించారు. డెంగ్యూ మలేరియా వ్యాధులను అరికట్టేందుకు ముందు జాగ్రత్తగా ప్రతి గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ యాంటీ లార్వా మందులను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ప్రతి కార్యదర్శి ప్రత్యేక దృష్టితో గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా ఉండే విధంగా తమ సిబ్బందితో కార్య



చరణ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామానికి బ్లీచింగ్ పౌడర్‌ను సరఫరా చేయడం జరుగుతుందని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీవో హన్మోన్ శాస్త్రీ, అర్ధబ్ల్యూఎస్ ఎఈ గబ్బర్ సింగ్, పిహెచ్‌సి సూపర్ వైజర్ రాజేశ్వర్, గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లాలో 10 మంది ఎస్ఐల బదిలీలు

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పది మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని రామడుగు పోలీస్ స్టేషన్‌కు వి.శేఖర్‌ను, రామడుగు ఎస్ఐ మామి డాల సురేందర్‌ను కరీంనగర్ ట్రాఫిక్‌కు బదిలీ చేశారు. జమ్మికుం టలో పనిచేస్తున్న తాండ్ర వివేక్‌ను ఎల్ఎండి ఎస్సైగా నియమిం చారు. ఎల్ఎండి ఎస్సైగా పనిచేస్తున్న చేరాలును కరీంనగర్ త్రీ టౌన్ ఎస్సైగా బదిలీ చేశారు. సైదాపూర్ ఎస్ఐగా ఉన్న జున్ను ఆరోగ్యంను జమ్మికుంట ఎస్ఐగా , సిసిఆర్‌లో పనిచేస్తున్న భాస్క ర్‌రావును కరీంనగర్ 1 టౌన్ ఎస్ఐగా బదిలీ చేశారు. కరీంనగర్ విఆర్‌లో ఉన్న సిహెచ్ తిరుపతిని సైదాపూర్‌కు, టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని కరీంనగర్ రూరల్‌కు , సిసిఆర్‌బిలో పని చేస్తున్న రాజన్నను కరీంనగర్ 1 టౌన్‌కు, సిద్దిపేట ఐటి సెల్‌లో పనిచేస్తున్న నరేందర్‌రెడ్డిని గంగాధరకు బదిలీ చేస్తూ సిపి అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేశారు.

# వేధింపు కేసులో మూడు నెలల జైలు శిక్ష..

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** యువతిని వేధించిన కేసులో ఒకరికి న్యాయమూర్తి అజయ్ కుమార్ ముడూ నెలల జైలు శిక్ష విధించారు.దిలావర్పూర్ ఎస్సై రాజేశ్వర్ గౌడ్ వివరాల మేరకు మండ కేంద్రానికి చెందిన శ్రీనావాస్ 2018 లో కాల కృత్యా లకు వెళ్తున్న యువతిని వేధించగా బాధిత రాలు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై హరి బాబు కేసు నమోదు చేయడం జరిగిం దని,మంగళవారం పిపి రామకృష్ణ కోర్టులో సాక్షులను హాజరుపరచగా న్యాయమూర్తి నేరస్తునికి మూడు నెలల జైలు శిక్ష 1000 రూపాయలజరిమానావిధించినట్లుతెలిపారు.

# న్యాయవాదికి...అరుదైన పురస్కారం

**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండ లంలోని అడెగామ (కే) గ్రామానికి చెందిన న్యాయవాది సంగెం సుదీర్ కుమార్‌కు హైదరాబాద్‌లో మంగళవారం అరుదైన పురస్కారం దక్కింది. సంగెం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవ చేస్తున్న నేపథ్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి పురస్కారంను రవీంద్ర భారతి వేదిక గా ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ, బీసీ కమీషన్ చైర్మన్ వాకు లా భరణం కృష్ణమోహన్, సత్య సంగీత ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఓంకార్ రాజు చేతుల మీదుగా న్యాయవాది సంగెం సుదీర్ కుమార్‌కు అవార్డును ప్రధానం చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి అవార్డు అందుకోవడం పట్ల తనపై బాధ్యత మరింత పెరిగిందని న్యాయవాది



పేర్కొన్నారు. అవార్డు అందుకోవడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గోదావరి నది ఉధృతి పరిశీలన



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువన ఉన్న గోదావరిలోకి నీరు వదలడంతో అధికారులు అప్ర మత్తం అయ్యారు. ఈ మేరకు మంగళవారం వాల్గొండ గోదావరి నదిలో వరద ఉధృతిని ఆర్డీవో నక్క శ్రీనివాస్ రెవెన్యూ అధికారు లతో కలిసి పరిశీలించారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరిలోకి ఎవరూ వెళ్లకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. వీరి వెంట తహశీల్దార్ వీర్ సింగ్, ఇంచార్జీ ఎంపి డివో జగదీష్, ఆర్ఐ సురేష్, కార్యదర్శి రవీందర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# వాగుల్లో పోటాపోటీగా చేపల వేట...

**ప్రజాపక్షం/ఎడపల్లి:** గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలకు జలకళ సంతరించు కుంది. దీంతో చేపల వేట ఊపందుకుంది. భారీ వర్షాలతో వస్తున్న వరదలతో పెద్ద ఎత్తున చేపలు జాలర్ల వలలో చిక్కుతున్నాయి. ఎడపల్లి మండలంలోని బాపు నగర్ వద్ద గల పెద్దవాగు చిన్న వాగు వంకల్లో చేపలు పట్టేందుకు మత్స్యకారులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి చేపలు పడుతూ క్రయవిక్రయాలు జరుపుతున్నారు. ఆలీ సాగర్ రిజర్వాయర్ నుంచి గేట్లు ఎత్తడంతో వాగుల్లో చేపలు పట్టేందుకు వచ్చిన జాలర్లతో పాటు చూసేందుకు వచ్చిన ప్రజలతో సందడి వాతావరణం నెలకొంది. బాపునగర్ గ్రామంలో బోధన్‌నిజామాబాద్ ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున చేపల విక్రయాలు కొనసాగించడంతో కొనుగోలు దార్లతో రోడ్డుపై సందడిగా మారింది. ఆలీసాగర్ గేట్లు ఎత్త



డంతో చేపలు అధికంగా లభ్యమవుతున్నాయని వాటిని పట్టుకొని విక్రయిస్తూ లాభాలు పొందుతున్నామని పలు వురు గ్రామస్తులు తెలిపారు.

# అర్హులైన వారికే ఇండ్లను ఇవ్వాలని వినతి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఇండ్లు లేని అర్హులైన పేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్ రూంలు అనర్హులకు ఇచ్చారని ఆరోపిస్తూ ఎడపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన పలువురు నిరుపేదలు తహసీల్దార్ ధన్వా ల్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందిం చారు. కూలీ పనులు చేసుకొని జీవనం సాగించే తమకు గ్రామ శివారులో నిర్మిం చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని అనర్హులకు ఇచ్చారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపి కలో గ్రామస్థాయిలో విచారణ చేపట్టి అర్హు లకు డబుల్ ఇండ్లు ఇచ్చేలా చూడాలని వారు తహసీల్దార్ ను వేడుకున్నారు. గ్రామంలో అర్హులైన పేదల వివరాలతో కూడి లిస్ట్ ను తహసీల్దార్‌కు వారు అంద చేశారు. వినతి పత్రంలో ఇచ్చిన వారిలో గ్రామానికి చెందిన పేదలు ఉన్నారు.

# పూజలు నిర్వహించిన గ్రామస్తులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండల కేంద్రంలోని పెద్దచెరువు గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి నిండుకోగా మంగళవారం అలుగు పారటంతో పూజలు నిర్వహించి ఎంపీడీఓ బాలకృష్ణ మాట్లాడారు. వర్షాలు బాగా కురిసి చెరువులు నిండి అలుగు పారటంతో గ్రామస్తులు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నీరు నిల్వ ఉండటంతో రెండు పంటలకు సరిపోతుందని వర్షాలు పడి ప్రజలందరికి మేలు జరిగింద న్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆర్మూర్ చిన్న బాలరాజ్ మాట్లాడుతూ ఎడతెరిపి వర్షాలకు గాను ధర్పల్లి చెరువు నిండి కుండలా మారి అలుగు పారడం మొదలైన సందర్భంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించా



మని ఇలా చెరువులు నిండటంతో ప్రజలకు ఎలాంటి ఢోకా లేదని రైతులు గ్రామప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నార న్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సైపుద్దీన్, బీజేపీ నాయకులు మహిపాల్, నరేష్, రాజేందర్, జలందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ మండల ప్రత్యేకాధికారి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలం బంజపల్లి గ్రామపంచాయతీ, మండల ప్రత్యేకాధికారిగా జిల్లా వ్యవసాయాధి కారి తిరుమలప్రసాద్ నియమకమయ్యారు. నిజాంసాగర్ బీసీ వెల్ఫేర్ హాస్టల్, పారిశుధ్య పనులను ఆయన ఈ సందర్భంగా పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆయన వర్షం కారణంగా పారిశుధ్య పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించా లని, ప్రజలు అంటువ్యాధుల బారినపడకుండా చూడాలని పంచా యతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీంరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీకృష్ణ, వార్డెన్ పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** డెంగ్యూ కేసులు విజృంభిస్తున్న నేప థ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధి కారి రాజశ్రీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎడ పల్లి పీహెచ్‌సీఆధ్వర్యంలోమండలవైద్యాధికారులు జాన్కం పేట్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్రమంలో నిర్వహిస్తున్న శిబిరాని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజు లు పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ రాజశ్రీ మాట్లా డుతూ. విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది ఆశాలు అప్రమత్తంగా ఉండి ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించామన్నారు. ఈ కార్య క్రమంలో మండల వైద్యాధికారి డా.షాహిసా పిర్దౌస్, డా. సాధిక ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజెఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాస మహేష్ పటేల్‌ను జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాస మహేష్ పటేల్ మాట్లా డుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో బాధ్యత అప్పగించినం దుకు జాతీయ మనసాని కృష్ణారెడ్డితో పాటు తనకు రాష్ట్ర కమిటీలో చోటు దక్కుటకు ఎల్లవేళలా సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మోట పలుకుల వెంకట్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండాప్రతివిషయంలోముందుండి పాత్రి కేయులసమస్యలపై పోరాడుతానని డిజెఎఫ్ యూనియన్ మరింత బలోపేతం చేయుటకు కృషి చేస్తానని మహేష్ పటేల్ తెలిపారు.

# ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా మరమ్మతులు



**ప్రజాపక్షం/కోనరావుపేట** : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో భారీగా కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లన్నింటిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో త్వరలోనే తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తెస్తామని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. బావుసాయిపేట గ్రామంలోని ప్రధాన రోడ్డుకు వరద నీటితో పెద్ద గుంత ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో దానిలో మట్ట పోసి, భారీ గుంతను పూడ్చి వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. ఇక్కడ జిల్లా కార్యదర్శి బైరగోని నందు గౌడ్, సురభి శ్రీనివాస్ రావు, పరశురాములు, వెంకటేషం, సంతోష్ ఉన్నారు.

# మండలస్థాయి ఆటల పోటీలు



**ప్రజాపక్షం/చందుర్తి:** చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 14 సంవత్సరాలు, 17 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలలో భాగంగా మంగళవారం బాలికలకు, బుధవారం బాలురకు మండల స్థాయి పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఆటలు విద్యార్థుల శారీరక ధృడత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో కూడా క్రీడలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి విజయ, రమేష్, సంపత్, ప్రతిభ పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో బుధవారం మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు తెలిపారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న గ్రామ ప్రజలు మెడికల్ క్యాంప్కు హాజరై, వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటాం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : పెద్దపల్లి,సెప్టెంబర్ 03 జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటామని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాస్ అశోక్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెద్దపల్లి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పెర్క రమేష్ కుటుంబ సభ్యులకు మంగళవారం రూ. 16 వేలు ఆర్థిక సహాయాన్ని క్లబ్ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 27న పెర్క రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం విచారకరమన్నారు. ఆయన కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ఆదుకోవాలని నిర్ణయించామన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యుల నుంచి ఆర్థిక విరాళాలు సేకరించి అందించామని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఇచ్చిన పిలుపుమేరకు సభ్యులు స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబ సభ్యులకు దాతలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లైశెట్టి రాజు, కేతిరెడ్డి పవన్ రెడ్డి, డొమ్మటి రాజేష్, ఆరేల్లి మల్లేష్, వీరమల్ల విద్యాసాగర్, నాగులమల్యాల శివా చారి, సాబీర్ పాషా, అడిచెర్ల రమేష్, ఇబ్రహీం, సంజీవ్, పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందనిపెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.మంగళవారంసుల్తానాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు రూ.50 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈనెల 17 నుండి గ్రామ గ్రామాన తిరిగి రెండవ విడత ప్రజా పాలన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.పేదల పక్షాన తాను పోరాడిన ఫలితంగా తనను ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన అందరికీ మంజూరు చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గృహాల మంజూరు విషయంలో ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదని విజయ రమణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు , వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ , సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, టౌన్ ప్రెసిడెంట్ అబ్బయ గౌడ్ రమేష్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, కౌన్సిలర్లు, పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రీడా పోటీలు




**ప్రజ పక్షం/రామగిరి** : సింగరేణి సంస్థ రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్& గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 25 సంవత్సరానికి గాను నిర్వహించనున్న ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రీడా పోటీలు బుధవారం ప్రారంభించనున్నట్లు రామగుండం3 ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. కావున క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ క్రీడా పోటీల వివరాలను రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని వివిధ గనులు, విభాగాలకు పంపించడం జరిగిందని. పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి గల ఉద్యోగులు సంబంధిత గనులు, విభాగాధిపతుల ముందస్తు అనుమతితో నిర్ణీత సమయంలో పాల్గొంటూ, సింగరేణి యాజమాన్యం వారి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సిందిగా కోరారు. క్రీడాపోటీల తేదీలలో ఏవైనా మార్పులుంటే ఎప్పటికప్పుడు సంబంధిత గనులు, విభాగాలకు ముందస్తుగా తెలియజేయడం జరుగుతుందని, కావున ఉద్యోగులు గమనిస్తూ క్రీడాపోటీలలో పాల్గొనవలసిందిగా వారు కోరారు.

# ముంపు గ్రామాలను సందర్శించిన చైర్మన్



**ప్రజాపక్షం/జన్నారం** : జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని బుడగ జంగాల కాలనీలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగు ఉప్పొంగి ఇళ్లలోకి నీరు చేరడంతో ఆ కాలనీని తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ సొసైటి చైసర్మన్ కోట్నాక తిరుపతి మంగళవారం సందర్శించారు. కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీలో రోడ్లు, విద్యుత్తు సౌకర్యాలు లేవని తమను ఆదుకోవాలని కాలనీవాసులు చైర్మన్ను కోరారు. స్పందించిన చైర్మన్ కాలనీలో సమస్యలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులకు అన్నదానం చేశారు. అనంతరం కాలనీవాసులు చైర్మన్ కోట్నాక తిరుపతికి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఎస్విఐ రాష్ట్ర నాయకులు సొహెల్సా, జిల్లా అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ఊరే సాయికుమార్,ఎజాసోద్దిన్, చందు, రాజేశ్వరరావు, నయన్ పాషా, ప్రసాద్, తిరుపతి, సృజన్, అక్షయ్కుమార్, ఎన్ఎస్ఐ యూత్ కమిటి నాయకులు కోట్నాక తిరుపతి, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొమురవెల్లి



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్** : సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రెండవసారి కొమురవెల్లి భాస్కర్ , గౌరవాధ్యక్షుడిగా కొమురవెల్లి రామ్మూర్తి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా భాస్కర్ సెక్రటరీగా తొడుపునూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా కొమురవెల్లి ( కేబి) శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు గా బాదం వాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి గా జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న , శివనత్రి ప్రసాద్, అల్లంకి హరీష్ , రామిడి హాసిని తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని అభినందిస్తూఘనంగా సన్మానించారు.

# సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:**వాసవి వాగ్దేవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ పర్యటనను పురస్కరించుకుని స్థానిక దన్గర్వాడీ ప్రాథమిక పాఠశాల కోసం ఎలక్ట్రికల్ బెల్, పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు, వాటర్ ట్యాంకు ప్రధానం చేయడం జరిగింది. అలాగే మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. సమాజ సేవలో వాసవి క్లబ్ అనేక కార్యక్రమాలు చేపడతున్నట్లు తెలిపారు. వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలు అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి, కార్యదర్శి ఎం.స్వరూప, గవర్నర్ జంధ్యం మాధవి, క్యాబినెట్ సెక్రటరీ జంధ్యం మధుకర్, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆవునూరి శివలీల, రీజినల్ చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.విధ్యార్థులకు స్వీట్లు, స్నాక్స్ పంపిణీ చేశారు.

# వర్షాలకు ఇల్లు కూలి పోవడంతో బాధితులకు సహాయం..



**ప్రజాపక్షం/లోకేశ్వరం** :మండలంలోని అవర్గ గ్రామంలో భారీ వర్షాలకు ఇల్లు పూర్తిగా కూలిపోయి కట్టు బట్టలతో ప్రాణాలతో బయట పడ్డ వడ్నాల భుమన్న కుటుంబానికి మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం.ఇంజనేయులు ఒక నెలకు సరిపోయే నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది.ఆంజనేయులు మాట్లాడుతూ ఇల్లు పూర్తిగా కూలిపోయి ఆదరణ కోల్పోయిన ఈ పేద కుటుంబాన్ని అధికారులు నాయకులు ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మురళి మహేందర్ రెడ్డి,శ్రీరాములు,పోశెట్టి,శ్రీకాంత్,శంకర్,గంగన్న పాల్గొన్నారు.

# జాతీయ పోషకాహార వారోత్సవాలు

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం 100 మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు మరియు పల్లి పట్టిలను అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం 1982వ సంవత్సరంలో పోషకాహార బోర్డు నెలగొల్పి ప్రభుత్వ మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం జాతీయ పోషకాహార వారోత్సవాన్ని సెప్టెంబరు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని తెలిపారు. శరీరంలోని అన్ని వ్యవస్థలు సరిగ్గా పనిచేయడానికి శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని పొందడం చాలా ముఖ్యమని పలు రకాల కారణాల వలన పెద్ద సంఖ్యలో ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు, విద్యార్థులు అవసరమైన మొత్తంలో పోషకాహారాన్ని తీసుకోలేకపోతున్నారని అందువలన పోషకాహార లోపాన్ని తగ్గించి వారికి ఉన్నత విద్యను అందించడమనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం కూడా పౌష్టికాహారంపై ప్రాముఖ్యత మరియు అవగాహన కల్పిస్తున్నారని అందుకోసం ప్రజలు ఆహారంలో ముఖ్యమైన పోషకాలు విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, క్రొవ్వులు, నీరు, కార్బోహైడ్రేట్లు వంటి వాటిని తీసుకోవాలని తద్వారా ఆరోగ్యకరమైన బరువు, రోగ నిరోధక శక్తి పెరగడం, ఎక్కువ కాలం యవ్వనంగా ఉండడం, దీర్ఘకాలిక




వ్యాధుల ప్రమాదం రాకుండా ఎదుర్కోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వలన మనిషి జీవిత కాలాన్ని పెంచుతుందని అందువలన దేశంలోని ప్రతి బిడ్డ, పౌరుడు సరైన పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడం జాతీయ పోషకాహార వారోత్సవాల యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, నాగమల్ల ప్రశాంత్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉమారాణి, లక్ష్మణ్, తిరుపతిరావు, సుమలత, వెంకటేశ్వర్లు మరియువిద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డును బాగు చేయించాలని వినతిపత్రం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**రోడ్డును బాగు చేయించాలని శ్రీనగర్ కాలనీవాసులు మంగళవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపార్ట్మెంట్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ సెక్రెటరీ సతీష్ రావు స్థానిక కౌన్సిలర్ తులసి నర్సాగౌడ్ ఆయనకు పలు సమస్యలు వివరించారు.రాజరాజేశ్వరి గార్డెన వెనుకాల ఉన్న రోడ్డును బాగు చేయాలని కాలనీవాసులు కోరారు.పలు సమస్యలపై వివరించారు.ఆయన సానుకూలంగా స్పందించి వెంటనేఅడిషనల కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కి ఈ కాలనీ వాసుల సమస్యలు వెంటనే తీర్చాలని తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



**ప్రజాపక్షం/దిలావర్పూర్:**మండల కేంద్రంలో మంగళవారం ఐకెపి.పంచాయతీ,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.జ్వరాలు వస్తే వెంటనే ప్రభుత్వఆసుపత్రినిసంప్రదించాలని కోరా రు.ఈకార్యక్రమంలోఎమ్మార్వో స్వాతి,ఎంపీడీవోఅరుణరాణి,ఎంపీఓగోవర్ధన్పాల్గొన్నా రు.

# అనాధ పిల్లలకు ఆర్థిక సాయం..

**ప్రజాపక్షం/నర్సాపూర్ (జి) :**నర్సాపూర జి గ్రామంలోని సూరపు సాయవ్వ(32) అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.ఈమె భర్త సూరపు నరేష్,నాలుగు సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది.వీరికి ముగ్గురు సంతానం కలదు.గాయత్రి(14),సాయికిరణ్(10),ఆఖిల్ కుమార్(9)లు తల్లిదండ్రులు కోల్పోయి అనాధాలుగా మిగలడంతో మానవత వాదులు స్పందిస్తూ పిల్లలకు మేము అండగా ఉన్నామంటూ వారికి ఆర్థికంగా తోచిన సాయాన్ని అందిస్తూనే ఉన్నారు.మంగళవారం నర్సాపూర్ జి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు కలిసి పరామర్శించడం జరిగింది.వారి భవిష్యత్తు అవసరాల నిమిత్తం 27.500 రూపాయల చెక్కు అందించడం జరిగింది.ఉపాధ్యాయులు భూమేశ్వర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు మేము అన్ని విధాలుగా అండగా



ఉంటామని వారు తల్లిదండ్రులను కోల్పోయిన భాధ నుంచి బయటపడి మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన జీవితాన్ని పెంపోందించుకోవాలని పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిల్లలకు సూచించారు.కార్యక్రమంలో ప్రభుత్వఉద్యోగులులింగయ్య,దేవన్న,విట్టల్ రెడ్డి,శేఖర్,నరసయ్య,గంగారం రాజేశ్వర్ రెడ్డి,భాస్కర్ పాల్గొన్నారు.

# సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/జన్నారం :** ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంఅండ్హెచ్ఓ హరీష్ రాజ్ సిబ్బందిని కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. వ్యాధుల నమోదు ఎక్కువ ఉన్న గ్రామాలు, ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యంఅందించాలనికోరారు అదే విధంగా వ్యాధులు ప్రబకలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఆసుపత్రిలోని అన్ని గదులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. డిప్యూటి డిఎంహెచ్ఓ సుదాకర్ నాయక్ మాట్లాడుతూ రోగులకు ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పిఆర్టియు అధ్యక్షుడిగా సాయిరెడ్డి ఏకగ్రీవం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ఎన్నికైన వారికి నియమాక పత్రాలను అంద చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి మోహన్ లు హాజరై ఎజెండా అంశాలను చర్చించారు. తరువాత 202426 సంవత్సరాలకు గాను మండల నూతన కార్యవర్గం ఎనికలు నిర్వహించి నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను ఎన్నికల అధికారులు అందచేశారు. పీఆర్టీయు మండల నూతన అధ్యక్షునిగా సిహెచ్ సాయిరెడ్డి జనరల్ సెక్రెటరిగా గోవర్ధన్ సంయుక్త కార్యదర్శిగా ఎల్.బాలేష్ అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.శ్రీనివాస్ రావు మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నూర్జాహాన్ లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా సాయిరెడ్డి మాట్లా




డుతూ.. తనపై నమ్మకం ఉంచి తనకు అధ్యక్ష పదవిని అంద చేసిన వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలియచేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# ఘనంగా బడుగ పండుగ ఉత్సవాలు



**ప్రజాపక్షం/కాగజ్నగర్ రూరల్ :** కాగజ్నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో మంగళవారం బడుగ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోలాల అమావాస్య తర్వాత రోజు బడుగ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. మట్టితో చేసిన ఎడ్లలకు నైవేద్యాలు సమర్పించి, మహార్ సాంస్కృతి, సంప్రదాయాలతో కోయవాగు అంబేద్కర్ విగ్రహం నుండి సమీపంలోని కోయవాగు వరకు ర్యాలీగా తీసుకెళ్లి నిమజ్జనం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ర్యాలీలో గ్రామ పెద్దలు,మహిళలు, పిల్లలు నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాలతో పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జాడి దీపక్, జాడి శివరాం, పుల్జలె విలాస్, బెడ్డల చరణ్ దాస్, మారుతి, గణపతి, గోవర్ధన్, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# న్యుమోనియాతో యువకుడి మృతి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట;**ఎల్లారెడ్డిపేట మండలం నారయణపూర్కు చెందిన షేక్ఫారుక్ న్యుమోనియా వ్యాధితో హైదరాబాద్లోని యశోద హాస్పిటల్ లో చేరి చికిత్స పొంది మరణించాడు.



నారయణపూర్లో తీవ్ర విషాదం నెలకొంది.అందని నోట నాలుకలో ఆప్యాయంగా ఉండాడని అతడు మరణించాడని తెలుసుకుని భావోద్వేగానికి గురయ్యాడు.పెళ్ళి చేసుకున్న మురిపెం లేకుండా నాలుగురోజులు కాకముందే ఆసుపత్రి పాలయ్యాడు.అంతలోనే న్యుమోనియా సోకడంతో మహమ్మారి వ్యాధి కబలించి వేసింది.నారయణపూర్లోప్రజాప్రతినిధి లు, గ్రామస్థులు,బందు మిత్రులు శోక సంద్రంలో మునిగారు.అతని కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# మానవత్వాన్ని చాటిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** విష జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ దినపత్రిక రిపోర్టర్ సుల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ కు వైద్య చికిత్సల కోసం ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా వి నరేందర్రెడ్డి రూ 50వేలను వితరణ చేసి మానవత్వాన్ని చాటారు. మహేందర్ విషయం తెలుసుకున్న నరేందర్ రెడ్డి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మల రమేష్రెడ్డిని కరీంనగర్లోని తన కార్యాలయానికి పిలిపించుకొని వైద్య ఖర్చుల కోసం రూ 50వేల చెక్కును అందించారు. ఉధార స్వభావంతో రూ 50వేలు అందించిన నరేందర్రెడ్డికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనాధలుగా మిగిలిన పిల్లలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**మండలంలోనిపుష్పూర్గ్రామంలో తల్లి దండ్రులను కోల్పోయిన ఆడపిల్లలు పంగర శ్రావణి (16),నాగమణి(14),వీరి తండ్రి దత్తు రెండు సంవత్సరాల క్రితం అమ్మ ఏమనా బాయ్ ఆరు నెలల కిందట చనిపోవడంతో ఆడపిల్లలు అనాధలుగా మిగిలారు.తల్లిదండ్రులు చనిపోవడంతో ఆడపిల్లలు అనాధలుగా మిగలడం జరిగిందని వీరికి భవిషత్తులో కాలయాపన చేయడం క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నారని ఎలాంటి ఆధారం లేకుండా ఒక చిన్న గుడిసెల్లో బ్రతుకడం జరుగుతుందని చదువుపై ఆసక్తి ఉన్న కూలి చేసుకునే పరిస్థితి ఉంది అని వీరిద్దరి ఆడ పిల్లలకు సహాయకులు చేయూత ఇవ్వాలని సహాయం అందివ్వాలనిసర్పంచ్ సంగేమ్ నరసయ్య తెలియజేశారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్




**ప్రజాపక్షం/కరీంనగర్‌కలెక్టరేట్‌:**వివేకానంద డిగ్రీ, పిజీ కళాశాలలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ వారి ఆద్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్య వక్తగా బ్రహ్మకుమారీస్ కరీంనగర్ ఇంచార్జి మనీషా మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, ధూమపానం వంటి వ్యసనాలకు యువత బానిసైతే జీవితమే అంధకారం అవుతుందని తెలిపారు. సెల్‌ఫోన్‌ను మంచికి మాత్రమే ఉపయోగించాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరి మహేష్, సంపత్‌కుమార్, శ్రావణ్ కుమార్, రామేశ్వర్‌రావు, బ్రహ్మకుమారీస్ శ్రేష్ట, పుష్ప, అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# శివ చాలీసా పారాయణం



**ప్రజాపక్షం/చొప్పదండి:**శ్రావణమాసం ముగింపు అమావాస్య సంధర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని శివకేశవ(శంభు స్వామి) ఆలయంలో సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె లావణ్య ఆద్వర్యంలో శివచాలీసా, లలితా సహస్ర నామ పారాయణం చేశారు. ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ మాట్లాడుతూ సేవా సమితి సభ్యులు చాలా బ్రహ్మాండంగా పారాయణాలు చేశారని అభినందించారు. సాయిబాబా ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, దూస రాము, దూస లక్ష్మి నర్సయ్యలు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దూస లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, దండె జమున, దూస శారద, అరుణ, కొంజర్ల లీలారాణి, మంద విజయ, రమాదేవి, గుర్రం జమున, చింతల లత, బొద్దుల లక్ష్మి, వొజ్జల భారతి తదితరులున్నారు.

# పోషక విలువలపై అవగాహన

**ప్రజాపక్షం/మల్లాపూర్:**మండలంలోని ముత్యంపేట అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించి ప్రీస్కూల్ కథలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, అంగన్వాడీ టీచర్లు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వుల అందజేత



**ప్రజ పక్షం/రామగిరి :** అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన 30 మంది డిపెండెంట్లకు మంగళవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముమ్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు , పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పి.ఎం వి.సునీల్ ప్రసాద్, ఎంవిటిసిమేనేజర్‌మల్లన్న,ఎఎల్‌పిఅడిషనల్‌మేనేజర్ సునీల్ కుమార్,జూనియర్‌అసిస్టెంట్‌క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

# నేరస్థులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా వద్ద మంగళవారం నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ తన పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఊబిడి లింగమయ్య, చిత్తారి రమేష్, తురపాఅటి య ఏసు, దాసరి రాజు, తురపాటి అంబయ్య అనే 5 గురు నేరస్థులు వీరు అల్లాదుర్గ్ మండలం, మెదక్‌జిల్లా, ముస్లాపూర్ గ్రామస్థులు అనుమానం వచ్చి వీరిని పట్టుకుని విచారించగా వీరితో పాటు పాపయ్య, డొక్కా పోచయ్య అనే మరో ఇద్దరితో కలిసి మెదక్, కామారెడ్డి జిల్లాల్లో గల 8 పోలీస్‌స్టేషన్ పరిధిలలో 35 కేసులు వీరిపై నమోదై ఉన్నాయని, 59 ట్రాన్స్‌ఫార్మర్లలో 6 క్వింటాళ్ళ కాపర్‌వైరు దొంగిలించి అందులో కొంత కాపర్‌వైర్‌ను ఈనెల 2న వారి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై తమ స్వగ్రామం నుండి దెగ్లూర్‌కు వెళ్తుండగా ఆ రాగి వైర్‌ను విక్రయించడానికి వెళ్తుండగా మార్గమధ్యలో నర్సింగ్‌రావుపల్లి చౌరస్తాలో వాహన తనిఖీ చేస్తున్న నిజాంసాగర్ పోలీసులు పట్టుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. పాపయ్య ఒక మర్డర్ కేసులో జైలులో ఉండగా పోచయ్య ఆచూకీ దొరకలేదన్నారు. ఈ కేసును ఛేదించిన బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ, నిజాంసాగర్ ఎస్సై సుధాకర్, సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ వసీ, శ్యామ్, రఘు, సంఘమేశ్వర్, రాజు, బాలాజీలను కామారెడ్డి జిల్లా ఎస్పీ అభినందించారు.

# పరీవాహక ప్రాంత ప్రజలు అధైర్యపడవద్దు



**ప్రజాపక్షం / ధర్మపురి :** భారీ వర్షాల కారణంగా గోదావరి నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి విపత్తు ఎదురైనా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరి నది వరద ఉధృతిని అధికారులతో కలిసి పలు దఫాలుగా పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ మున్సిపల్ ఇరిగేషన్ పోలీస్ అధికారులతో ముందస్తు సహాయక చర్యలపై సమీక్షించారు. తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. అవసరమైన వారిని ధర్మపురిలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. మంగళవారం వర్షం తెరిపినిచ్చినప్పటికి ఎగువనున్న ఎస్సారెస్పీ,కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని నదిలోకి వదులుతున్నందున అక్కడి అధికారులను కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, జక్కు రవీందర్, జె. సుముఖ్, రాందేని మొగిలి, బొంది లక్ష్మణ్, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, దేవాలయ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల వేదిక బహిరంగ లేఖ




**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:**తెలంగాణలో చట్టాన్ని ఉల్లంఘించి లాకప్ చిత్రహింసలకు గురిచేస్తున్న ఘటనలపై కరీంనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు మానవ హక్కుల వేదిక రాష్ట్ర సభ్యుడు వి.సుధాకర్ రెడ్డి, దళిత లిబరేషన్ ఫ్రంట్ కార్యదర్శి మార్వాడి సుదర్శన్, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సల్పల రమేష్ ఆద్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రికి మానవ హక్కుల వేదిక బహిరంగ లేఖను సోమవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రోజురోజుకీ చట్టాలను ఉల్లంఘిస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని అన్నారు. పేదలపై దొంగతనం కేసుల నింద మోపి పోలీస్ స్టేషన్‌లో లాకప్ హింసలపై పేదలపై తప్పుడు కేసులపై ప్రభుత్వానికి ప్రజా సంఘాలు వివిధ రూపాలలో తెలిపినప్పటికీ సంబంధిత అధికారులను బదిలీ చేయడమో? హెడ్ ఆఫీస్‌కు ఆటాచ్ చేయడమో? కాదని, నేరారోపితమైన అధికారులపై కేసులను మిగతా పౌరులను విచారించినట్లుగానే విచారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, దాసరం కిషన్, పోలీస్ బాధితులు కుతాడి కనకయ్య,అనిత,కిషన్‌రాజేందర్‌తదతరులున్నారు.

# వర్షాలకు కూలిన పెంకుటిల్లు..



**ప్రజాపక్షం / ఎండపల్లి :** స్థానికులు కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం ఎండపల్లి మండలంలో ఇటీవల ఈదురుగాలులతో కురుస్తున్న వర్షాలకు మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన పులి దేవక్క సోమవారం సాయంత్రం శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోయిందని భర్త బుచ్చయ్య కొన్ని సంవత్సరాల క్రింత అనారోగ్యంతో మరణించగా, ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో ఇంట్లో ఉండే వారేవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని, అందులో దేవక్క కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. అసలే రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం అని, ఇలా వర్షాలకు ఉన్న ఇల్లు కూలిపోవడంతో ఏం చేయాలో తోచక కన్నీరు మున్నీరు అవుతున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతున్నారు. ఒక వైపు ప్రభుత్వ అధికారులు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# సత్యచారిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** గొల్లపల్లి మండలం లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన తిప్పర్తి సత్యచారి ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు తెలుగు సంస్కృతి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వేద విద్య సామ్రాట్ అవార్డు పొందిన సందర్భంగా దమ్మన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మామిడిపల్లి రమేష్ సత్యచారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత గొప్ప ఘనత సాధించడం మాకు చాలా గర్వకారణం అన్నారు. విద్య అనేది వ్యకి ఎదుగుదలకు కీలక భూమిక పోషిస్తుంది. సత్యచారి ఇంకా ఎంతో మంది వేద విద్యార్థులకు సేవలు అందించాలని సనాతన ధర్మం కోసం కృషి చేయాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడిపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, తిరుపతి, జానా రెడ్డి పాల్గొన్నారు.

# ఆరుగురుపై కేసు నమోదు



**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమాన గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం పేకాట స్థావరాలపై వాంకిడి ఎస్ఐ ప్రశాంత్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐతో కలిసి దాడులు నిర్వహించారు. ఖమాన గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఖమాన గ్రామానికి చెందిన లోబడే బాబురావు, మస్నే సంతోష్, మస్నే తుకారాం, ఆదే అనిల్, బామ్నే రాఘవ, బండే చంద్రశేఖర్ అనే ఆరుగురిని వాంకిడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి రూ. 3,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. అదుపులోకి తీసుకన్న ఆరు గురిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా గ్రామంలో పేకాట, మట్కా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రశాంత్ హెచ్చరించారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్‌:మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉమాపుత్ర ఉత్సవ కమిటీ చైర్మన్ కోట సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం నగరంలోని విద్యానగర్, ప్యారిస్‌లేన్‌లో ఉమాపుత్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని ఘనంగా జరుపుకునేందుకు జిల్లా ప్రజలు సిద్ధమవుతున్నారని, మహారాష్ట్రలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపేందుకు స్వాతంత సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ పిలుపుమేరకు ప్రారంభమైన గణేష్ ఉత్సవాలు కాలక్రమంలో దేశమంతటా జరుపుకుంటున్నారని తెలిపారు. సాంప్రదాయం ప్రకారం వినాయకుడి ప్రతిమను ప్రకృతిలో సహజసిద్ధంగా దొరికే మట్టితో తయారు చేసి పూలు, పత్రిలతో భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి పలువురికి ఆదర్శంగా విద్యానగర్‌లోని ప్యారిస్ లేన్‌లో గతేడాదిగా ఏర్పాటు చేస్తూ భక్తుల్లో మట్టి గణపతి విశిష్టతను తెలుపుతున్నామన్నారు. విధ్యార్థులకు ఆది దేవుడు గణపతి అని, భక్తి శ్రద్ధలతో గణపతిని పూజిస్తే సకల శుభాలతో పాటు చదువు బాగా వస్తుందన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ లోగోను, గణపతి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. 7న గణపతి పూజ , 8న భజన,




ఆధ్యాత్మిక కథా కాలక్షేపం, 9న మహారుద్రాభిషేకం, 10న మమారుద్రాభిషేకం, 11న ప్రత్యేక అలంకరణ, కృష్ణలీల, 12న ప్రత్యేక అలంకరణ కృష్ణ లీల, 13, 14,15 తేదీలతో కరెన్సీతో ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ బండ సుమ రమణారెడ్డితో పాటు ఉమాపుత్ర ఉత్సవ కమిటీ సభ్యులు రవి కుమార్, రాజు, వెంకన్న, సదానందం, రాములు, శ్రీనివాస్‌రావు, సాయి, ఆనందరావు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# వర్క్‌షాప్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణిలో పనిచేస్తున్న వర్క్‌షాప్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన శ్రీరాంపూర్ లోని ఏరియా వర్క్‌షాప్‌ను వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి అనిల్ రెడ్డి, యూనియన్ నాయకులతో కలిసి సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు రెస్ట్ హాల్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని అన్నారు. వర్క్‌షాప్‌లోనే క్యాంటీన్ ఏర్పాటు చేసి తినుబండారాలు ఇక్కడే తయారు చేయాలని తెలిపారు. అవుట్ మస్టర్‌ను మూడు గంటలకే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇపిఆర్‌లో తప్పులను వర్క్‌షాప్ నందు సరిచేయాలని తెలిపారు. ఈ విషయంలో డిజిఎం రవీందర్‌ను సంప్రదించగా కార్మికుల సమస్యలను ఉన్నతాధికారులతో సంప్రదించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఫిట్ కార్యదర్శి పి.అశోక్, సెంట్రల్ ఆర్గనేజింగ్ కార్యదర్శి దుర్గం లక్ష్మణ్, చెవుల శ్రీనివాస్,ఆరెల్లిరమేష్,కార్యకర్తలు,మహిళాఉద్యోగులుపాల్గొన్నారు.

# మండల కార్యదర్శిగా మామిడిపల్లి



ప్రజాపక్షం/ఎండపల్లి: ఎండపల్లి మండలంలో బిజెపి మండల అధ్యక్షులు రావు హనుమంత రావు ఆధ్వర్యంలో మండల కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శిగా నియమితులైన రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా తన వంతు సహకారం అందిస్తానని చెబుతూ ఇంతటి అవకాశం ఇచ్చిన అధ్యక్షులుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లానాయకులుమండల నా యకులుకార్యదర్శులుకార్యకర్తలుపాల్గొన్నా రు.

# భూసేకరణ నష్టపరిహారం మంజూరు చేయండి

ప్రజాపక్షం/రామడుగు:మండల కేంద్రంలోని వాగుపై నిర్మించిన బ్రిడ్జి మూలంగా తమ వ్యవసాయ భూములు కోల్పోయామని వాటికి సంబంధించిన భూసేకరణ నష్టపరిహారం త్వరగా మంజూరు చేయాలని బాధితులు మొగిలి కనకయ్య కదారి వీరయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 5 సంవత్సరాల క్రితం ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మించే సమయంలో బ్రిడ్జికి సంబంధించిన నిధులను సంబంధిత కాంట్రాక్టర్‌కు మంజూరు చేశారు తప్ప తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాత బ్రిడ్జి కొట్టుకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రజల రవాణా సౌకర్యాలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకుని




తమకు వారం రోజుల్లో వచ్చే భూ నష్టపరిహారం డబ్బులను ఇప్పిస్తామని , ఇందుకోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడామని పేర్కొన్నారు. ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంలో కోల్పోయిన భూమికి సంబంధించి ఒక్క రూపాయి మంజూరు కాలేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని నష్టపరిహారంత్వరగా మంజూరు చేయాలని వేడుకున్నారు.

# భారీవర్షాలకు కూలిన ఇల్లు



ప్రజాపక్షం/ గొల్లపల్లి : గొల్లపల్లి మండల పరిధిలోని తిరుమలాపూర్ (పిడి) గ్రామానికి చెందిన గుంటి మల్లయ్య ఇంటి పక్కకు వంట కోసం నిర్మించుకున్న వంట గది గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇంటి పక్కకు భారీగా నీరు నిలవడంతో సోమవారం రాత్రి నేల కూలింది. రాత్రివేళలలో ఇంటిలో మల్లయ్య కుటుంబం నిద్రిస్తున్న సమయంలో ఇల్లును ఆనుకుని నిర్మించిన వంటగది గోడలతో నేలకూలింది. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. బాధితుడు తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

# ఉద్యోగులు ఒకరోజు వేతనం విరాళం



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్‌:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిరాశ్రయులైన బాధితుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి కరీంనగర్ జిల్లా ఉద్యోగుల తరపున ఒక రోజు మూల వేతనం ఇవ్వడానికి ఏకగ్రీవ తీర్మాణం చేసుకున్నట్లు కరీంనగర్ జిల్లా టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ సంఘం కరీంనగర్ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రకృతి విపత్తుకైనా స్వచ్ఛందంగా ప్రజలకు సహాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడంలో ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు ఎల్లప్పుడూ ముందుంటారని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గతంలోనూ చాలా సంధర్బాల్లో వరద బాధితులకు , ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఉద్యోగులు ముందుండి వారి సహాయాన్ని ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ప్రజల జీవన వ్యవస్థ అస్తవ్యస్థమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కారణంగా తినడానికి సరైన తిండి లేక ఉండడానికి నిలువ నీడ లేక, కట్టుకున్న బట్టలు ఒక్కటే దిక్కైన దయనీయ పరిస్థితితో పాటు చాలా ప్రాంతాల్లో వరద ప్రభావంతో తీవ్ర ఆస్తి నష్టం, పంట నస్టం జరగడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, టిజివో నాయకులు కాళీచరణ్, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, నాగుల నరసింహస్వామి, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మీందర్ సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమల్ల శారద, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, నాలుగోల తరగతి ఉద్యోగుల అధ్యక్షులు కోట రామస్వామి, శంకరమ్మ తదితరులున్నారు.

# డెంగీ జ్వరాలు ప్రభలకుండా నివారణ చర్యలు




ప్రజాపక్షం/లక్షెట్టిపేట : పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపాలిటి ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలు ప్రభలకుండా నివారణ చర్యలు చేపట్టారు. వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పైరేథ్రియం అనే దోమల మందును పిచికారి చేసినట్లు, మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఆంటి లార్వా థైమిఫాస్ అనే మందును స్ప్రే చేయించినట్లు వైద్యాధికారి సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పి శ్రీజ, హెల్త్ అసిస్టెంట్‌లు గఫూర్, ఇసాక్, ఎఎన్‌ఎంలు విజయ, సుజాత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాపక్షం / ధర్మపురి : రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ధర్మపురి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని దోనూర్, కమలాపూర్, నేరేళ్ల గ్రామాలలో ధర్మపురి పిఏసిఎస్ ఆధ్వర్యంలో రూ.లు 62లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాములను మంగళవారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎంతో సౌకర్యవంతంగా నిర్మించిన గోదాములను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. దాన్ని పూర్తి చేయడానికి అటవీ శాఖ నుండి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి త్వరలో పూర్తి చేస్తామన్నారు. ధర్మారం మండలంలోని పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి నియోజకవర్గ పరిధిలోని రైతాంగానికి సాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఏ. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, ధర్మపురి సహకార సంఘం ఉపాధ్యాక్షులు షేర్ల రాజేశం, డైరెక్టర్లు ఎల్లాగౌడ్, జాజాల లక్ష్మి , అశోక్, రవి, రాజు, రత్న, నూర లక్ష్మి , జైన పిఏసిఎస్ చైర్మన్ సొల్ల నరేష్, నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజేష్, జక్కు రవీందర్, పిఏసిఎస్ సీఈవో అయ్యోరి రాజేష్ రైతులు పాల్గొన్నారు.

# అదృష్టంగా భావిస్తున్నా...

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: దేశ రక్షణలో భాగమైనందుకు అదృష్టంగా భావిస్తున్నానని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ఆర్. శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీనివాస్ ఆర్మీలో 18 సంవత్సరాలు వివిధ రాష్ట్రాలలో సేవలు అందించి గత నెల ఆగస్టు 31న పదవీ విరమణ పొందారు. ఈ మేరకు ఆర్.శ్రీనివాస్ తన స్వగ్రామం ఇబ్రహీంపట్నం చేరుకోగా, ఆయన చిన్ననాటి మిత్రులు అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తాజా మాజీ సైనికుడికి ఘనంగా స్వాగతం పలికారు. అక్షయ స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు ఎస్. ప్రవీణ్, సంస్థ సభ్యులు అదే విధంగా గ్రామానికి చెందిన నాంపల్లి రమేష్, పలువురు గ్రామస్థులు మాజీ సైనికుడు రమేష్ దంపతులను పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహిత శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రక్షణలో భాగమైనందుకు అదృష్టంగా భావిస్తున్నానని యువత దేశ రక్షణలో భాగం కావాలని అందుకు సహయ సహకారాలు అందిస్తానని ఆసక్తి గల యువతకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్షయ సేవా సంస్థ సభ్యులు పి. రమేష్, పి. రామకృష్ణరెడ్డి, ఎన్. శ్రీశైలం, ఎం. రాజు, వి. లక్ష్మణ్, వి. రాము, ఎం. నవీన్, ఏ. మోహన్, మిత్రులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.